# పాఠం 13
# ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం 1900-1950 : భాగం - I

## కీలక భావనలు

- **20వ శతాబ్దం:** 1901 నుండి 2000 వరకు గల కాలం.
- **తీవ్ర సంచలనాల యుగం:** 20వ శతాబ్దాన్ని తీవ్ర సంచలనాలయుగంగా ఎరిక్ హాబ్స్ బామ్ పేర్కొన్నారు.
- 20వ శతాబ్దంలో రెండు ప్రపంచ యుద్ధాలు, తీవ్ర ఆర్థిక మాంద్యం, నిరంకుశ ప్రభుత్వాలు స్థానంలో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడటం, అనేక వలస దేశాలు స్వాతంత్ర్యం పొందటం, అంతర్జాతీయ సంస్థలు ఏర్పడటం వంటి అనేక సంఘటనలు చోటు చేసుకోవటం వలన 20వ శతాబ్దాన్ని తీవ్ర సంచలనాల యుగంగా పేర్కొనబడింది.
- **మొదటి ప్రపంచ యుద్ధం కాలం:** 1914-1918
- **రెండవ ప్రపంచ యుద్ధ కాలం:** 1939-1945
- **మొదటి ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం:** ఆస్ట్రియా యువరాజు ఫెర్డ్ నాండ్ ఒక సెర్బియన్ చే హత్య చేయబడటం.
- **రెండవ ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం:** డాంజింగ్ రేవు విషయంలో హిట్లర్ పోలాండ్ పై దాడి చేయటం.
- **రెండు ప్రపంచ యుద్ధాలకు కారణాలు:** 1. దురహంకారపూరిత జాతీయతావాదం, 2. సామ్రాజ్యవాదం, 3. రహస్య ఒప్పందాలు, 4. సైనికవాదం.
- **దురహంకారపూరిత జాతీయతావాదం:** తమ దేశం పట్ల గర్వాన్ని, ఇతర దేశాల పట్ల ద్వేషంతో కూడిన భావనే దురహంకారపూరిత జాతీయతావాదం.
- **సామ్రాజ్యవాదం:** వలస ప్రాంతాల కోసం ఐరోపా దేశాల మధ్య జరిగిన పోటీనే సామ్రాజ్యవాదం అందురు.
- **రహస్య ఒప్పందాలు:** రెండు లేదా అంత కంటే ఎక్కువ దేశాలు తమ మధ్య పరస్పర సహకారం కోసం రహస్యంగా ఒక కూటమిగా ఏర్పడటమే రహస్య ఒప్పందాలుగా చెప్పవచ్చు.
- **సైనిక వాదం:** భద్రతకు సైనిక శక్తి మంచి మార్గమని, సమస్యల పరిష్కారానికి యుద్ధమే సరైన విధానమని నమ్మటాన్ని సైనిక వాదం అంటారు.
- **మిత్ర రాజ్య కూటమి:** బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, అమెరికా (మొదట, రెండువ ప్రపంచ యుద్ధాలలో)


www.digitalsocialteacher.in

- **అక్ష రాజ్యాల కూటమి:** జర్మనీ, ఆస్ట్రియా, హంగేరీ, టర్కీ (మొదటి ప్రపంచ యుద్ధంలో)
- **కేంద్ర రాజ్య కూటమి:** జర్మనీ, ఇటలీ, జపాన్ ( రెండవ ప్రపంచ యుద్ధంలో)
- **రెండు ప్రపంచ యుద్ధాల ఫలితాలు:** 1. అధిక ప్రాణ నష్టం, ఆస్థి నష్టం 2. ప్రజాస్వామ్య సూత్రాల పునరుద్ధరణ, 3. అధికార సమతౌల్యంలో మార్పు, 4. కొత్త అంతర్జాతీయ సంస్థల ఏర్పాటు.
- **నానాజాతి సమితి:** ఇది మొదటి ప్రపంచ యుద్ధం తరువాత 1919 లో ఏర్పడింది.
- **ఐక్యరాజ్య సమితి:** ఇది రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అక్టోబర్ 24, 1945 లో ఏర్పడింది.
- **ఐక్యరాజ్య సమితి లక్ష్యాలు:** యుద్ధాలను నివారించటం, ప్రపంచ శాంతిని కాపాడటం.

- **ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశాలు:** అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా.
- **వర్సయిల్స్ ఒప్పందం:** మొదటి ప్రపంచ యుద్ధం తరువాత గెలిచిన దేశాలు, ఓడిపోయిన దేశాలతో చేసుకున్న ఒప్పందం.
- **UNO:** United Nations Organisation - న్యూయార్క్
- **UNICEF:** United Nations International Children Emergency Fund - న్యూయార్క్
- **UNESCO:** United Nations Education, Scientific and Cultural Organisation - పారిస్
- **WHO:** World Health Oranisation - జెనివా
- **ILO:** International Labour Organisation - జెనివా
- **ఫాసిజం:** ఇది ఒక దురహంకారపూరిత జాతీయవాద రూపం.దీనిని ముసోలిని, ఇటలీలో ప్రవేశపెట్టారు.
- **నాజీజం:** ఇది ఒక దురహంకారపూరిత జాతీయవాద రూపం.దీనిని హిట్లర్, జర్మనీలో ప్రవేశపెట్టారు.
- **పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం:** ప్రవేటు వ్యక్తులు, సంస్థలు ఆద్వర్యంలో పారిశ్రామికీకరణ తీవ్ర స్థాయిలో చోటుచేసుకోవటాన్ని పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం అందురు.

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

1. **20 వ శతాబ్దాన్ని తీవ్ర సంచలనాల యుగంగా ఎందుకు పేర్కొన్నారు?**

   20 వ శతాబ్దాన్ని దిగువ కారణాల దృష్ట్యా తీవ్ర సంచలనాల యుగంగా పేర్కొన్నారు.

   i. రెండు ప్రపంచ యుద్ధాలు జరగటం.
   ii. తీవ్ర ఆర్ధికమాంద్యం సంభవించటం.
   iii. అనేక నిరంకుశ ప్రభుత్వాలు స్థానంలో ప్రజాస్వామ్య ప్రభుత్వ ఏర్పడ్డాయి.
   iv. అనేక వలస పాలిత దేశాలు స్వతంత్ర్యం పొందాయి.

2. పారిశ్రామికీకరణ ఆధునిక యుద్ధాలకు ఎలా దారి తీసింది?

i. బిటన్,రష్యా,ఫ్రాన్స్, జపాన్ , జర్మనీలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలుగా గుర్తించారు.

ii. ఇవి ముడి పదార్థాలు, నూతన మార్కెట్ల కొరకు పోటీ పడి చాలా దేశాలను తమ వలస ప్రాంతాలుగా మార్చుకున్నాయి.

iii. ఒక దేశం మరొక దేశంపైన ఆధిపత్యం చెలాయిస్తూ ఉండటం వలన తరచూ గొడవలు జరుగుతుండేవి.

iv. తద్వారా అభద్రతా భావం, జాత్యాహంకారం, సామ్రాజ్యవాద రూపాలు అత్యున్నత దశకు చేరుకోవడంతో ఆధునిక యుద్ధాలకు దారితీసింది.

**3. తమ దేశంపై ప్రజలకు ఉన్న ప్రేమ ఇతర దేశాలతో యుద్ధానికి దారి తీస్తుందా?**

i. **తమ దేశంపై ప్రజలకు ఉన్న ప్రేమ ఇతర దేశాలతో యుద్ధానికి దారి తీయదు.**

ii. **కానీ, తమ దేశాన్ని ప్రేమిస్తూ, ఇతర దేశాలను ద్వేషించటమే యుద్ధానికి దారితీస్తుంది.**

4. ఒక దేశం రెండవ దేశంతో దురహంకార పూరితంగా ప్రవరిస్తే, రెండవ దేశం కూడా అదే విధంగా స్పందించాలా? సమస్య పరిష్కారానికి ఇతర మార్గాలు ఏమున్నాయి?

i. ఒక దేశం రెండవ దేశంతో దురహంకార పూరితంగా ప్రవరిస్తే, రెండవ దేశం కూడా అదే విధంగా స్పందించవల్సిన అవసరం లేదు.

ii. చర్చలు ద్వారా సమస్య పరిష్కారం చేసుకోవచ్చు.

5. దురహంకారపూరిత జాతీయవాదం, సామ్రాజ్యవాదం, అధికార కేంద్రాలు, మిలిటరీవాదం ఇప్పుడు కూడా ఉన్నాయా? ఉదాహరణలిమ్ము?

i. దురహంకారపూరిత జాతీయవాదం, అధికార కేంద్రాలు, మిలిటరీవాదం వంటివి ఇప్పుడు కూడా పరోక్షంగా ఉన్నాయి.

ii. ఉదాహరణకు ఉత్తర కొరియా, అమెరికా వంటి దేశాలు మిలటరీవాదాన్ని అమలుచేస్తున్నాయి.

iii. అమెరికా, చైనా వంటి దేశాలు అధికార కేంద్రాలను నడుపుతున్నాయి.

**6. నానాజాతి సమితి గురించి వ్రాయండి.**

i. భవిష్యత్‌లో యుద్ధాలను నివారించడానికి వర్సయుల్స్ ఒప్పందం ప్రకారం నానాజాతి సమితి ఏర్పడింది.

ii. రష్యా, జర్మనీలకు ఇందులో సభ్యత్వం ఇవ్వలేదు.

iii. అమెరికా కాంగ్రెస్ వ్యతిరేకించడంతో అది దీనిలో సభ్యత్వం తీసుకోలేదు.

iv. కాబట్టి నానాజాతి సమితి బలహీనంగా తయారైంది. ఆక్రమణలను, యుద్ధాలను ఆపే స్థితిలో అది లేదు. ఫలితంగా రెండో ప్రపంచ యుద్ధం తప్పలేదు.

**7. మహిళలకు ఓటు హక్కు ఎలా సాధించుకున్నారు?**

i. ఓటు హక్కు సాధించడం కోసం మహిళలు సుదీర్ఘ పోరాటం చేశారు.

ii. చివరకు 1918లో మొదటి సారిగా బ్రిటన్ మహిళలకు ఓటు హక్కు కల్పించింది.

iii. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో మగవాళ్లు అందరూ యుద్ధ భూమిలో ఉండటంతో ఫ్యాక్టరీలు , దుకాణాలు, కార్యాలయాలు, స్వచ్ఛంద సేవలు, ఆసుపత్రులు, పాఠశాలలు లాంటి వాటిలో మహిళలు పని చేయాల్సి వచ్చింది.

iv. ఈ ఆత్మవిశ్వాసంతో మహిళలు అన్ని అంశాల్లో సమానత్వాన్నికోరుకున్నారు.ఈ విధంగా ఓటు హక్కు సాధించారు.

**8. ప్రపంచ యుద్ధాలలో జాతీయ రాజ్యాలు, జాతీయతా భావం యుద్ధ కాంక్షను ఎలాప్రభావితం చేశాయి?**

i. పంచ యుద్ధాల కాలంలో జాతీయతావాదం అనే భావజాలం ఒక మంచి ప్రేరణ.

ii. ఆధునిక జాతీయ రాజ్యాలు ఏర్పడటానికి, జర్మనీ, ఇటలీల ఏకీకరణకు ఇది కారణమైంది.

iii. ఈ భావజాలాన్ని చాలా దేశాలు తమపై గర్వాన్ని , ఇతరులపై ద్వేషాన్ని కలిగించడానికి వాడుకున్నారు.

iv. యూరప్‌లోని దేశాల మధ్య ఈ ద్వేషం 19వ శతాబ్దంలో క్రమేపీ పెరుగుతూ వచ్చింది.

v. ఇటలీ ఫాసిజం, జర్మనీ నాజీజం రెండూ కూడా దురహంకార పూరిత జాతీయవాదాలు.

vi. వీరు ప్రపంచంలో తమ జాతే గొప్పదని ప్రపంచాన్ని తామే పరిపాలించాలని భావించారు.

vii. ఈ విధంగా జాతీయవాదం తీవ్ర జాతీయవాదంగా మారి యుద్ధ కాంక్షను ప్రభావితం చేసింది.

**9. రెండు ప్రపంచ యుద్ధాల కారణాల మీద క్లుప్తంగా రాయండి. ప్రపంచంలోని ఏదైనా దేశాలలో ఈనాటికి ఈ అంశాలు ఏమైనా ఉన్నాయా? ఏ రూపంలో?**

i. **మొదటి ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం** 1914 జూన్ 28న ఆస్ట్రియా యువరాజు ఫెర్డినాండ్‌ను ఒక సెర్బియన్ యువకుడు హత్య చేయడం.

ii. **రెండో ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం** డాంజింగ్ రేవును జర్మనీకి అప్పగించడానికి పోలాండ్ నిరాకరించడంతో 1939 సెప్టెంబర్ 1న జర్మనీ పోలాండ్ పై దాడి చేయడం.

iii. **దురహంకార పూరిత జాతీయ వాదం, సామ్రాజ్య వాదం, రహస్య ఒప్పందాలు, సైనిక వాదం అనునవి రెండు ప్రపంచ యుద్ధాలకు దీర్ఘకాలిక కారణాలు.**

iv. వర్సయిల్స్ ఒప్పందం, నానాజాతి సమితి వైఫల్యం రెండో ప్రపంచయుద్ధానికి ప్రత్యేక కారణాలు.

v. **దురహంకార పూరిత జాతీయ వాదం, రహస్య ఒప్పందాలు, సైనిక వాదం వంటి రూపాలలో ఇప్పటికీ ప్రస్తుత ప్రపంచంలో ఇవి కొనసాగుతున్నాయి.**

**10. 20వ శతాబ్దపు ప్రథమ అర్ధభాగంలో యుద్ధాల వివిధ ప్రభావాలు ఏమిటి?**

20వ శతాబ్దపు ప్రథమ అర్ధభాగంలో జరిగిన రెండు ప్రపంచ యుద్ధాలు ప్రపంచ రాజకీయాలు, సమాజం, ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి.

**i. అసంఖ్యాక ప్రాణ నష్టం:**

ప్రపంచ యుద్ధాల కారణంగా ఎంతోమంది చనిపోయారు, గాయపడ్డారు. మొదటి ప్రపంచ యుద్ధంలో దాదాపు కోటి మంది, రెండో ప్రపంచ యుద్ధంలో దాదాపు రెండున్నర కోట్ల మంది చనిపోయారని అంచనా. రెండో ప్రపంచ యుద్ధంలో ప్రయోగించిన అణు బాంబుల వల్ల ల్యుకేమియా, కాన్సర్ సమస్యలు దశాబ్దాల పాటు కొనసాగాయి.

**ii. ప్రజా స్వామ్య సూత్రాల పునరుద్ధాటన:**

రెండు ప్రపంచ యుద్ధాల తర్వాత చాలా దేశాల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. రష్యాలో సామ్యవాదం, జర్మనీలో వైమర్ గణతంత్రం, టర్కీలో ప్రజాస్వామ్య, లౌకిక ప్రభుత్వం ఏర్పడింది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత దాదాపు అన్ని వలస రాజ్యాలలో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడ్డాయి.

**iii. అధికార సమతౌల్యంలో మార్పు:**

మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత జర్మనీ, ఆస్ట్రో-హంగేరియన్, రష్యన్, టర్కిష్ సామ్రాజ్యాలు అంతమయ్యాయి. రెండో ప్రపంచ యుద్ధంలో తీవ్రంగా నష్టపోయిన బ్రిటిష్, ఫ్రాన్స్ దేశాలు తమ వలస ప్రాంతాలకు స్వాతంత్ర్యాన్ని ఇవ్వడంతో ప్రపంచ పటం రూపు రేఖలు మారిపోయాయి. కొత్తగా అమెరికా,రష్యాలు అగరాజ్యాలుగా అవతరించాయి.

**iv. కొత్త అంతర్జాతీయ సంస్థలు:**

మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత నానాజాతి సమితి ఏర్పడింది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఐక్యరాజ్యసమితి (UNO)ఏర్పడింది. ఇది ప్రపంచ శాంతి పరిరక్షణ, మానవ హక్కుల పరిరక్షణ కోసం విశేషంగా కృషి చేస్తోంది.

**v. మహిళలకు ఓటు హక్కు:**

1918లో బ్రిటిష్‌లో మహిళలకు ఓటు హక్కు లభించింది. సుదీర్ఘ పోరాటం తర్వాత వారు దీన్ని సాధించుకున్నారు.

**11. ప్రపంచ యుద్ధాలలో మిత్ర రాజ్యాల, అక్ష రాజ్యాల, కేంద్ర రాజ్యాల కూటములలో భాగస్వాములైన దేశాలతో కూడిన పట్టికను తయారు చేయండి : ఆస్ట్రియా, రష్యా, జర్మనీ, బ్రిటన్, జపాన్, ఫ్రాన్స్, ఇటలీ, యు.ఎస్.ఎ.**

| మిత్ర రాజ్యాలు | అక్ష రాజ్యాలు | కేంద్ర రాజ్యాలు |
|---|---|---|
| రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, యు.ఎస్.ఎ | జర్మనీ, ఆస్ట్రియా, టర్కీ | జర్మనీ, ఆస్ట్రియా, జపాన్, ఇటలీ |

Prepared by:

**Rambabu Sunkari**

SA(SS)

ZPHS, Garudabilli

Vizianagaram Dt

www.digitalsocialteacher.in